batukammanews.com
TEL/2019/78873
# బతుకమ్మ
తాజా వార్తల సద్దిమూట
16 అక్టోబర్ 2026
శుక్రవారం

### నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో
## బతుకమ్మ సంబరాలు

నిజామాబాద్ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. గురువారం నగరంలోని మున్సిపల్ కార్యాలయంలో నగర మేయర్ ఉమారాణి, మున్సిపల్ ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడారు.

– ఇందూర్, బతుకమ్మ


2 లో

# ప్రభుత్వ స్థలాల కబ్జాలపై

ఖిల్లా రోడ్డులో ఆక్రమణల కూల్చివేత
మిగిలిన కబ్జాలను తొలగించేనా?
దేవాదాయ, ఈనామ్, అసైన్డ్ భూములకు విముక్తి కలిగేనా?
రెండేళ్ళ తర్వాత కబ్జాల తొలగింపు

# కదలిన యంత్రాంగం



నిజామాబాద్ జిల్లాలో తొలిసారి అధికార యంత్రాంగం ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై కొరడా ఝుళిపించింది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. నగరంలోని ముజాహిద్ నగర్ ప్రాంతంలో 2545 సర్వే నెంబర్ లో 18 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా అందులో 13 గుంటల భూమి కబ్జాకు గురైనట్లు గుర్తించారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు గురువారం కబ్జాకు గురైన ప్రాంతాన్ని సందర్శించారు. సర్వే నిర్వహించి 13 గుంటల ప్రభుత్వ భూమిలో కబ్జాలు జరిగాయని నిర్ధారించారు. ఈ మేరకు రెవెన్యూ,నగర పాలక సంస్థ అధికారుల సమక్షంలో జేసీబీల.సహాయంతో ఆక్రమణలను కూల్చివేశారు.

– నిజామాబాద్, బతుకమ్మ

2






2 లో

## కొత్త విద్యాశాఖాధికారి ఎవరు?

**ఇంచార్జిగా రిలీవ్ చేయాలని కలెక్టర్‌ను కోరినా అశోక్**
**తాత్కాలికంగా విధులు నిర్వహిస్తున్న జడ్పీ సీఈవో**

నిజామాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి పోస్టు మరోసారి ఖాళీగా మారింది. మొన్నటి వరకు డిఈవోగా పని చేసిన డైట్ కాలేజి లెక్చరర్ అశోక్ కుమార్ తనను రిలీవ్ చేయాలని యధాస్థానానికి పంపించాలని జిల్లా కలెక్టర్ కు మొర పెట్టుకున్నారు. ఈ నెల 5న జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం నాడు అధికార కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చే మొట్టికాయలు వేసుకున్న డిఈవో అశోక్ అదే రోజు సెలవుపై వెళ్లిన విషయం తెల్సిందే. మరునాడు నిజామాబాద్ జిల్లా పరిషత్ సీఈవో సాయాగౌడ్ కు డిఈవోగా బాధ్యతలు అప్పగించగా ఆయన విధుల్లో చేరారు. అయితే ఈ నెల 15 వరకు సెలవులో ఉన్న అశోక్ కుమార్ తనను రిలీవ్ చేయాలని కోరడంతో డిఈవో పోస్టు ఖాళీ అని చెప్పకనే చెప్పింది.

– నిజామాబాద్, బతుకమ్మ

### ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల
## డిమాండ్లు న్యాయమైనవి

- వారికి బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుంది
- ఎన్ హెచ్ఎంలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలపై అధ్యయనం చేస్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణలో నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్ఎం)లో పనిచేస్తున్న ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల జేఏసీ ప్రెసిడెంట్ డా. మహేందర్ రావు, అధికార ప్రతినిధి డా. బోడ శ్రీనివాస్,

– హైదరబాద్, బతుకమ్మ

మిగితా..2 లో

### కోటగల్లి బాలికల ఉన్నత పాఠశాలలోనే
## తెలంగాణ పబ్లిక్స్కూల్..

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే ధన్ పాల్...**

తెలంగాణ ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా ప్రతినియోజకవర్గానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేయనున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు స్థలం ఖరారు అయింది.

– నిజామాబాద్ సిటీ, బతుకమ్మ


2 లో


2 లో

### నెలలు నిండని శిశువుకు
## అత్యవసర వైద్యం

**సురక్షితంగా నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన 108 సిబ్బంది**

కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం భవానిపేట తండా కు చెందిన మంజులకు నెలలు నిండకుండానే 3 వ కాన్పులో నొప్పులు రావడంతో శస్త్ర చికిత్స చేసి మగ బిడ్డకు జన్మనిచ్చారు.

– కామారెడ్డి, బతుకమ్మ

# కోటగల్లి బాలికల ఉన్నత పాఠశాలలోనే తెలంగాణ పబ్లిక్స్కూల్ ...



నిజా మాబాద్నగరంలోని దశాబ్దాల చరిత్ర కలిగిన కోట గల్లి బాలికల ఉన్నత పాఠశాలలో తెలంగాణ పబ్లిక్స్కూల్ ఏర్పాటు కానుంది. తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణం కొరకుప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం తో మంజూరు చేసినట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్సూర్యనారాయణ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కలిసి గురువారం ఉదయంనగరం లోని కోటగల్లి బాలికల ప్రభుత్వ పాఠశాల పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... జిల్లాలో రెండు పబ్లిక్ స్కూల్ లను ఎంపిక చేశారన్నారు. ఇందులోభాగంగా అర్బన్ నియోజకవర్గం కు సంబంధించి నగరంలో బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎంపిక చేయడం జరిగిందన్నారు. తాను గతంలో అనేక సార్లు పాఠశాల పరిశీలించడం జరిగింది, ఇక్కడిపరిస్థితిని చూసి పబ్లిక్ స్కూల్ కోసం ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. సుమారు 2 వేల మందివిద్యార్థులు అభ్యసిస్తున్నారని గుర్తుచేశారు. పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి రూ.6 కోట్ల నిధులు మంజూరు చేయడం సంతోష కరమన్నారు. అయితే నిధులు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. త్వరలోనే డీపీ ఆర్ సిద్ధం చేసి, టెండర్లను



ఆహ్వానించడం జరు గుతుందన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి అందుబాటులో తీసుకొచ్చేలాప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ భుజంగరావు, మేయర్ ఉమారాణి, కార్పొరేష న్కమిషనర్ దిలీప్ కుమార్, బీజేపీ కార్పొరేటర్ ప్రసన్న శ్యామల , నాగోల్లలక్ష్మీనారాయణ, చింతకాయల రాజేందర్, అధికారులు పాల్గొన్నారు.

# కొత్త విద్యాశాఖాధికారి ఎవరు?

ఇటీవల ప్రభుత్వం పలు జిల్లాలకు విద్యాశాఖాధికారు లను నియమించింది. అయితే అప్పటికే అశోక్ కుమార్ ఇక్కడ విధుల్లో ఉండడంతో నిజామాబాద్ ను పరిగణలోకి తీసుకోలేదు. అశోక్ కుమార్ పని తీరుపై అసంత-ప్తితో పాటు జిల్లా విద్యాశాఖలో సంస్కరణలు కాకుండా చర్యలు తీసుకోకుండా స్తబ్ధంగా ఉండడంతో గాడితప్పినట్లయింది. దానితో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాపై తీవ్ర దుమారం రేగింది. అవార్డుల పంపిణీ రోజే అశోక్ కుమార్ ను కలెక్టర్ చివాట్లు పెట్టడంతో ఆయన సెలవులో వెళ్లి ఈ నెల 14న కలెక్టర్ ను కలిసేందుకు ప్రయత్నించారు. అయితే సాయంత్రం అపాయింట్ మెంట్ దొరికినప్పటికీ డిఈవో బాధ్యతలను అప్పగించలేదు. దానితో ఆయన తనను డైట్ లెక్చరర్ గా తిరిగి పంపించాలని కలెక్టర్ కు మొర పెట్టుకున్నారు.నిజామాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిగా దుర్గప్రసాద్ వెళ్లిన తర్వాత పోస్టు ఖాళీగా ఉంటుంది. దానితో జిల్లాలో సీనియర్ అయిన అశోక్ కుమార్ కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పజెప్పినా ఆయన వాటిని సద్వినియోగం చేసుకోలేక ఉపాధ్యాయులను గాడిలో పెట్టలేక చేతులెత్తేశారు. దానితో డిఈవో పోస్టు భర్తీ చేయడం అనివార్యంగా మారింది. తాత్కాలికంగా పూర్తి అదనపు బాధ్యతలు జడ్పీ సీఈవోకు ఇచ్చినప్పటికీ విద్యారంగంకు సంబంధించిన వారికే డిఈవో పోస్టు ఇవ్వాలని డిమాండ్ వస్తుంది. ఈ నేపథ్యంలో నిజామాబాద్ లో ఉన్న సీనియర్ కు ఆ బాధ్యతలు ఇస్తారనే చర్చ జరుగుతుంది. అశోక్ కుమార్ కంటే సీనియర్ అయినా మరో డైట్ అధ్యాపకుడు తనకు డిఈవో పోస్టు ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిసింది. విద్యాశాఖ సంచాలకుల కార్యాలయంలో ఉన్న సంబంధాలతో తన తోటి విద్యాశాఖాధికారులతో డిఈవో పోస్టు కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది.

# ప్రభుత్వ స్థలాల కబ్జాలపై కదిలిన యంత్రాంగం

నిజామాబాద్ నగరంలోని న్యాల్ కల్ రోడ్డులో, బైపాస్ రోడ్డులో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురయ్యాయి. ప్రధానంగా దేవాదాయ శాఖ, ఈనామ్, ఇరిగేషన్ భూములకు రెక్కలు వచ్చాయి. కబ్జాదారులే వాటికి పట్టాలను తయారు చేసి అమ్మేశారు. దేవాదాయ శాఖ ఇప్పటికి చాలాసార్లు నోటీసులు ఇచ్చినా కబ్జాదారులు ఒక్క అడుగు కూడా కదలలేదు. అధికార యంత్రాంగం తొలిసారి ఖిల్లా రోడ్డులో 13 గుంటల ప్రభుత్వ భూమిని కబ్జాదారుల చెరనుంచి విడిపించిన విషయం తెల్సిందే. ఇప్పుడు నగరంలోని బైపాస్ రోడ్డు, న్యాల్ కల్ రోడ్డు, బోధన్ రోడ్డులలో ఉన్న ప్రభుత్వ భూములపై ఉన్న కబ్జాలను తొలగిస్తారా? అనే చర్చ జరుగుతుంది. 2024 ఆగస్టు మాసంలో నిజామాబాద్ నగరంలోని 10వ డివిజన్ లో గల బొందం చెరువు ఆక్రమణలను తొలగించిన తర్వాత దాదాపు రెండేళ్ళకు ముజాహిద్ నగర్ లో ప్రభుత్వ భూమిని కబ్జాదారుల చెర నుంచి విడిపించారు. నగరంలో ప్రభుత్వ భూములు, అసైన్, ఈనామ్ భూములను సక్రమంగా చేసుకుని కొందరు వాటిని అమ్ముకుని మరికొందరు ఎంజాయ్ చేస్తున్నారు. బైపాస్ రోడ్డులో కోట్ల విలువ చేసే ఈనామ్ భూములు వెంచర్ లుగా మారిపోయాయి. ఆర్మూర్ రోడ్డులోని గత ప్రభుత్వ హయంలో ఏర్పాటు చేసిన 300 ఎకరాల అతిపెద్ద వెంచర్ లో కుంటలు, వాగులు కనుమరుగయ్యాయి. ఏకంగా నీటి పారుదల శాఖ కాలువను నామరూపం లేకుండా చేసేశారు. ఇటీవల అర్సపల్లి శివారులో నిషేదిత భూముల జాబితాలో ఉన్న 249 సర్వే నంబర్ లోని భూములకు కొత్తగా రెక్కలొచ్చాయి. వాటిని నిజామాబాద్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏకంగా నాలా కన్వెన్షన్ పట్టాలున్నాయని రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారం వెలుగు చూసింది. ఇప్పుడు వాటిపై చర్యలు తీసుకుంటారా? అనే చర్చ జరుగుతుంది. ఇటీవల అటవీ శాఖ దొడ్డికొమురయ్య కాలనీ, విష్ణునగర్, అసద్ బాబానగర్ లలో రిజర్వు ఫారెస్టు భూమిలో ఇళ్ళను నిర్మించుకున్న 183 మందికి నోటీసులు జారీ చేసిన విషయం తెల్సిందే. అందులో 147 మంది తమకు రెవెన్యూ శాఖ ఇచ్చిన పట్టాలు ఉన్నాయని బదులిచ్చారు. అయితే రిజర్వు ఫారెస్టు భూమికి బాధితులు ఇచ్చిన పట్టాలకు ఎలాంటి సంబంధం లేకపోవడంతో అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకుంటుందోనని ఉత్కంఠ నెలకొంది. దసరా తర్వాత జిల్లా యంత్రాంగం అటవీ శాఖ సంయుక్త సమావేశంలో దానిపై నిర్ణయం తీసుకుంటామని ప్రకటించిన విషయం తెల్సిందే. ప్రభుత్వ భూముల కబ్జాలు ఎంతమాత్రం ఉపేక్షించబోమని ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. ప్రభుత్వ స్థలాల ఆక్రమణలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, ఎక్కడైనా కబ్జాలు జరిగినట్లు గుర్తిస్తే తక్షణమే ఆక్రమణలను తొలగించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

# నెలలు నిండని శిశువుకు అత్యవసర వైద్యం

### సురక్షితంగా నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన 108 సిబ్బంది

పుట్టిన బాబు అపస్మారక స్థితిలో ఉండి ఏడవకుండా, శ్వాస తీసుకోవడంలో చాలా ఇబ్బంది పడుతూ ఉండడంతో ఇక్కడ చిన్న పిల్లల వైద్యుడు చికిత్స చేసి నిజామాబాద్ గవర్నమెంట్ హాస్పిటల్ కు రిఫర్ చేశారు. మార్గమధ్యలో శ్వాస చాలా ఇబ్బందికరంగా ఉండడంతో అంబు బ్యాగు తో వెంటిలేషన్ ఇస్తూ, ఆక్సిజన్ సపోర్ట్ కూడా ఇస్తూ బాబును ఇంక్యుబేటర్ లో ఉంచి అంబులెన్స్ సిబ్బంది నిజామాబాద్ గవర్నమెంట్ హాస్పిటల్ కు సురక్షితంగా తరలించారు. అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి కృష్ణస్వామి, పైలట్ సుదర్శన్ కు బాబు తండ్రి నరేష్ చాలా కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్హెచ్ఎం ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవి

హనుమకొండ జిల్లా బాధ్యులు వినయ్ కుమార్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జేఏసీ బాధ్యులు కుమార్ హైదరాబాద్లోని కేటీఆర్ నివాసంలో కలిశారు.ఈ సందర్భంగా ఎన్హెచ్ఎం ఉద్యోగుల జేఏసీ బాధ్యులు కేటీఆర్ దృష్టికి వారి సమస్యలు, డిమాండ్లను తీసుకెళ్లారు.ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ఎన్హెచ్ఎం ఉద్యోగుల సమస్యలు, డిమాండ్లకు సంబంధించిన వినతి పత్రాన్ని కేటీఆర్కు అందించారు.కేటీఆర్ వారి సమస్యలను విని, సానుకూలంగా స్పందించారు. ఎన్హెచ్ఎం ఉద్యోగుల పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ ఆధ్వర్యంలో నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలపై అధ్యయనం చేస్తామని హామీ ఇచ్చారు

## నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో

# బతుకమ్మ సంబరాలు



కార్యక్రమంలో బతుకమ్మ అలంకరణ, పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. మేయర్, కార్పొరేటర్లు, సిబ్బంది అందరూ కలిసి బతుకమ్మను పూజించి, పండుగ సందర్భంగా నగర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ ఉమారాణి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, మహిళల శక్తిని ప్రతిబింబించే ముఖ్యమైన సందర్భమని పేర్కొన్నారు. ఈ సంబరాలు ప్రజలలో, ముఖ్యంగా మహిళలలో పెద్ద ఉత్సాహాన్ని నింపాయని అన్నారు.

# మంత్రి సీతక్కను కలిసిన ఏర్గట్ల కాంగ్రెస్ సర్పంచ్లు

### వినతి పత్రం అందజేసిన ఏర్గట్ల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శివన్నోళ్ల శివకుమార్

ఏర్గట్ల,బతుకమ్మ, గురువారం రోజున హైదరాబాద్ లోని సెక్రటేరియట్ వద్ద బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి, నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ ధనసరి సీతక్క ను ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివన్న శివకుమార్, తొర్తి గ్రామ సర్పంచ్ కౌడా భూమేష్, గుమ్మిర్యాల సర్పంచ్ దేశ బోయిన జమున సంజీవ్ యాదవ్, తడపాకల్ సర్పంచ్ జింక స్వప్న అనిల్ కుమార్ యాదవ్,దొంచంద ఉప సర్పంచ్ ఆసిరెడ్డి హనుమంత్ రెడ్డి,ఏర్గట్ల గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,పన్నాల నర్సారెడ్డి,లు కలిసి ఏర్గట్ల మండల పరిధిలోని తడుపాకల్,గుమ్మిర్యాల్, దొంచంద,గ్రామాల పుష్కరాల అదనపు గాట్లు కావాలని అదే విధముగా మరమ్మతులకు అదనంగా నిధులు ఇవ్వాలని, మరియు ఏర్గట్ల మండల కేంద్రములో మిగిలిపోయిన తాళ్ల రాంపూర్ రోడ్ లో సెంట్రల్ లైటింగ్,పాలెం నుండి ఏర్గట్ల వరకు వయా తొర్తి డబుల్ డాంబరు రోడ్ కావాలని అదే విధముగా ఏర్గట్ల మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చెయ్యాలని,తడుపకల్ గ్రామము నుండి పుష్కరాల ఘాటు వరకు సెంట్రల్ లైటింగ్ కావాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వినతి పత్రం చదివిన వెంటనే మంత్రి సీతక్క సంబంధించిన మంత్రులు శ్రీధర్ బాబు,కోమటిరెడ్డి వెంకటరెడ్డి,కి లెటర్ ను పంపి పర్సనల్ గా మాట్లాడడం జరిగిందని ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివన్నోళ్ళ శివకుమార్,తొర్తి సర్పంచ్ భూమేష్,తడపాకల్ సర్పంచ్ జింక స్వప్న అనిల్ కుమార్,గుమ్మిర్యాల సర్పంచ్ దేశ బోయిన జమున సంజీవ్ యాదవ్, దోశీచంద ఉప సర్పంచ్



ఆసిరెడ్డి హనుమంత్ రెడ్డి, లు తెలిపారు. ఇందులో ముత్యాల సునీలన్న, ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివన్నోళ్ల శివకుమార్, తొర్తి సర్పంచ్ కౌడ భూమేష్, గుమ్మిర్యాల్ సర్పంచ్ సంజీవ్ యాదవ్, తడుపకల్ సర్పంచ్ జింక అనిల్ యాదవ్, దొంచంద ఉపసర్పంచ్ ఆశిరెడ్డి హన్మంత్ రెడ్డి,ఏర్గట్ల ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల నర్సరెడ్డి పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌గా సురేందర్ నాయక్ బాధ్యతల స్వీకరణ



రుద్రూర్, బతుకమ్మ : రుద్రూర్ మండల నూతన తహసీల్దార్‌గా సురేందర్ నాయక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మాజీ తహసీల్దార్ సస్పెన్షన్ నేపథ్యంలో కలెక్టర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో విధులు నిర్వహించిన తహసీల్దార్ బి.తారాబాయి సస్పెన్షన్ అనంతరం ఖాళీ అయిన స్థానంలో నూతన తహసీల్దార్ గా ను నియామించారు. డిప్యూటీ తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న సురేందర్ నాయక్ ను రుద్రూర్ మండల తహసీల్దార్ ఇంచార్జిగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో సురేందర్ నాయక్ రుద్రూర్ తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు. సర్ ప్రక్రియ, మండల రెవెన్యూ పరిపాలన నిరంతరాయంగా కొనసాగేందుకు ఈ నియామకం జరిగింది. తదుపరి పూర్తిస్థాయి నియామక ఉత్తర్వులు వచ్చే వరకు ఇంచార్జిగా కొనసాగుతారు.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు...



రుద్రూర్, బతుకమ్మ : రుద్రూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అలాగే రక్తదాన శిబిరంలో యువకులు, పెద్దలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్, ఉప సర్పంచ్ నిస్సార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరు చంద్రశేఖర్, గ్రామ పెద్దలు బచ్చు రామ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ లక్ష్మీనారాయణ, వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## 2027 జనాభా లెక్కల్లో న్యాయమైన కుల గణన చేపట్టాలి

### బిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి




నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : కేంద్ర ప్రభుత్వం నిర్వహించే 2027 జనాభా లెక్కల్లో న్యాయమైన కుల గణన చేపట్టాలని ప్రస్తుత సెన్సస్ ప్రక్రియను నిలిపివేసి, రాష్ట్రాల వారీ ఓబీసీ డ్రాప్-డౌన్ జాబితాల ఆధారంగా కుల కోడింగ్‌తో తిరిగి ప్రారంభించాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బిఎల్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కన్వీనర్లు కాంబ్లే మధు, కర్రోల్ల శ్రీనివాస్ లు రాష్ట్రపతి కి రాసిన లేఖను నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ కి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వెనుకబడిన తరగతులు ,షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారు రాజ్యాంగబద్ధమైన హక్కులు, సంక్షేమ ఫలాలను కాపాడటానికి ఖచ్చితమైన డేటా ఎంతైనా అవసరమని, నిజమైన ప్రజాస్వామ్య పరిపాలనకు ఇది అత్యంత విలక్షణమైనదన్నారు. వెనుకబడిన తరగతుల బీసిల చేర్పు సెన్సస్ 2027 షెడ్యూల్‌లోని 'ప్రశ్న సంఖ్య 10'లో ఎస్సీ, ఎస్టీ వర్గాలతో పాటు వెనుకబడిన తరగతులు (బీసీలు) అని స్పష్టంగా పేర్కొనాలని వారికి సమాన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రాష్ట్రాల వారీ కులాల డ్రాప్-డౌన్ జాబితాలు డేటాలో ఎలాంటి పొరపాట్లు, సమాచారం నమోదు కాకపోవడం, లేదా పరిపాలనాపరమైన అయోమయం లేకుండా ఉండేలా ఎస్సీ, ఎస్టీ, బీసీ కేటగిరీలకు సంబంధించి రాష్ట్రాల వారీగా నిర్దిష్ట కులాల పేర్లతో కూడిన డ్రాప్-డౌన్ జాబితాలను సెన్సస్ ఫ్రేమ్‌వర్క్ లో చేర్చాలన్నారు. వనరుల సమాన పంపిణీని నిర్ధారించడానికి ప్రభుత్వం తన అస్పష్టమైన వైఖరిని వీడి, వివరమైన కులాల వారీ డేటాను బహిరంగంగా విడుదల చేస్తామని స్పష్టమైన కట్టుబాటును ప్రకటించాలన్నారు. భారత జనాభాలో వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు అత్యంత భారీ నిష్పత్తిలో ఉన్నారని, ఖచ్చితమైన, నిష్పాక్షికమైన సంఖ్యాత్మక డేటా లేకుండా నిర్దిష్ట సంక్షేమ విధానాలు, విద్యా రిజర్వేషన్లు, నిధుల కేటాయింపులు లోపభూయిష్టంగా అసంపూర్తిగా ఉండిపోతాయన్నారు. ప్రస్తుత సెన్సస్ ప్రక్రియను వెంటనే నిలిపివేసి, రాష్ట్రాల వారీ ఓబీసీ డ్రాప్-డౌన్ జాబితాల ద్వారా కుల కోడింగ్‌ను అమలు చేస్తూ హైబ్రిడ్ మోడ్‌లో దీనిని తిరిగి ప్రారంభించేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని, సెన్సస్ 2027 పూర్తిగా పారదర్శకంగా, సమగ్రంగా, ఖచ్చితమైనదిగా ఉండటానికి ఇది అత్యంత అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఎఫ్ జిల్లా నాయకులు హైమద్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల గిరిజన పల్లెలకూ మిషన్ భగీరథ జలాలు

### అమ్రాబాద్ తండాను సందర్శించిన కలెక్టర్

### రక్షిత మంచినీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం





నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : మాముమూల గిరిజన ప్రాంతాలకు సైతం మిషన్ భగిరథ ద్వారా రక్షిత మంచినీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మోపాల్ మండలం అమ్రాబాద్ తండాను కలెక్టర్ గురువారం సందర్శించారు. మంచిప్ప రిజర్వాయర్ నిర్మాణంలో పలు తండాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉండడంతో ఇదివరకు అమ్రాబాద్ తండా సహా సుమారు 11 నివాస ప్రాంతాలకు మిషన్ భగీరథ పైప్ లైన్లు ఏర్పాటు చేయలేదు. దీంతో ప్రస్తుతం ఆ ప్రాంతాలకు మిషన్ భగీరథ జలాలు అందించేందుకు వీలుగా అనువైన పరిస్థితులను పరిశీలించేందుకు కలెక్టర్ క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. తాగునీటి అవసరాల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, పూర్తిగా బోరుబావుల పైనే ఆధారపడి జీవనాలు వెళ్ళదీస్తున్నామని ఈ సందర్భంగా స్థానిక గిరిజనులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో మిషన్ భగీరథ నీటి సరఫరా కోసం సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని నివాస ప్రాంతాలకు రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా అనుకూలమైన ప్రదేశంలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మించాలని సూచించారు. నిర్దేశిత ప్రాంతాలకు తాగునీటి సరఫరాను అందుబాటులోకి తెచ్చి జల్ జీవన్ మిషన్ కింద కవర్ అయ్యేలా చూడాలన్నారు. కాగా, ఎల్ నినో ప్రభావం వల్ల ఆశించిన రీతిలో వర్షాలు కురియక నీటి నిల్వలు అంతంతమాత్రంగానే అందుబాటులో ఉన్నాయని, భూగర్భ జలమట్టం సైతం దిగువకు పడిపోయినందున ఖరీఫ్ లో ఆరుతడి పంటలే సాగు చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా స్థానిక రైతులకు సూచించారు. వరికి బదులుగా తక్కువ నీటితో సాగయ్యే పప్పుదినుసులు, మొక్కజొన్న, జొన్న వంటి పంటలను సాగు చేయాలని హితవు పలికారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ రాజేంద్రకుమార్, మిషన్ భగీరథ ఈ.ఈ రాకేష్, మోపాల్ తహసిల్దార్ రేఖ, స్థానిక సర్పంచ్ ప్రియాంక తదితరులు ఉన్నారు.

## రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త




ఇందూర్, బతుకమ్మ : తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, సాగునీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు సాగునీరు అందించడంతో పాటు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జలవిద్యుత్, థర్మల్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడంపై దృష్టి సారించకుండా, ఎల్‌నినో ప్రభావాన్ని కారణంగా చూపిస్తూ, అధికారులతో సమీక్షలు నిర్వహించడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని, సమస్యలకు అధికారులే కారణమన్నట్లుగా వారిని తప్పుబట్టడం, సస్పెన్షన్ల పేరుతో బెదిరించడం కంటే, క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి పరిష్కార మార్గాలను అన్వేషించాలన్నారు. దేశ ఆహార భద్రతలో తెలంగాణ రైతాంగం కీలక పాత్ర పోషిస్తోందని, దేశంలో వరి ధాన్యం ఉత్పత్తి, బియ్యం సరఫరాలో తెలంగాణ రైతులు గణనీయమైన భాగస్వామ్యం అందిస్తున్నారన్నారు. అలాంటి రైతుల పంటలు ఎండిపోతే రాష్ట్ర రైతాంగానికే కాకుండా దేశ ఆహార భద్రతకు కూడా నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని, అందువల్ల ప్రభుత్వం ఈ పరిస్థితిని తీవ్రంగా పరిగణించాలన్నారు. మూసీ ప్రాజెక్టులు, సౌత్ సిటీ వంటి ఇతర అంశాలపై దృష్టి సారిస్తూనే, రైతుల ప్రస్తుత సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదని, రైతుల కష్టాలను గుర్తించి తక్షణమే కింది చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన ఎరువులను ఎలాంటి కొరత లేకుండా సమయానికి అందుబాటులో ఉంచాలని, నీరు, విద్యుత్ కొరత కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం అందించాలన్నారు. విద్యుత్ సమస్యల కారణంగా మోటార్లు కాలిపోతే, బోర్లు దెబ్బతింటే రైతులకు ఆర్థిక సహాయం అందించి మరమ్మతులు చేయించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నివాస గృహాలకు కూడా అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. రైతుల సమస్యలను రాజకీయ కోణంలో చూడకుండా, వారి జీవనాధారమైన వ్యవసాయాన్ని కాపాడటమే ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా గుర్తించాలని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి, రైతులకు తక్షణ ఉపశమనం కలిగించే చర్యలు చేపట్టాలన్నారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నిలబడుతుందని, రైతులకు సాగునీరు, విద్యుత్, పెట్టుబడి సాయం, నష్టపరిహారం అందించే వరకు ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని బిగాల గణేష్ గుప్త పేర్కొన్నారు.

## దుర్గామాత వద్ద కుంకుమార్చన కార్యక్రమం..



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రుద్రూర్ మండల కేంద్రంలోని దుర్గామాత మండపం వద్ద గురువారం కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కుంకుమార్చన కార్యక్రమాన్ని చేపట్టారు. ఐదవ రోజు అమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం మండపం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత మాలధారణ స్వాములు, ఆలయ కమిటీ నిర్వాహకులు, సభ్యులు, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టీజేవైఎస్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ గా బుర్ర శ్రీనివాస్ గౌడ్



భీమ్ గల్, బతుకమ్మ :తెలంగాణ గౌడ్ యువజన సంఘం (టీజేవైఎస్) డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ గా బుర్ర శ్రీనివాస్ గౌడ్ నియమితులయ్యారు. మండలంలోని బడా భీమ్ గల్ కు చెందిన శ్రీనివాస్ గౌడ్ కు టీజేవైఎస్ స్టేట్ ప్రెసిడెంట్ గట్టు నరేష్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి ఇంతటి భాధ్యతను అప్పగించిన స్టేట్ ప్రెసిడెంట్ నరేష్ గౌడ్ ఆయన తోటి స్టేట్ కమిటీ మెంబర్లకు కృతజ్ఞతలు తెలిపారు. గౌడ జాతి అభివృద్ధి, కల్లుగీత కార్మికుల సంక్షేమనికి, గౌడ అన్నల హక్కుల పరిరక్షణకు సామాజిక న్యాయం, గౌడ జాతి ఆత్మగౌరవం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు.గౌడ యువత సమస్య పరిష్కారం కు, గీత కార్మికుల సంక్షేమనికి తన వంతు కృషి చేస్తానని శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు.

బతుకమ్మ

16 అక్టోబర్ 2026 శుక్రవారం

# ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

### జర్మనీ భాష శిక్షణ తరగతులను ప్రారంభించిన కలెక్టర్





నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : జర్మనీ దేశంలో ఆకర్షణీయమైన వేతనాలతో కూడిన ఉద్యోగాలు పొందేందుకు వీలుగా అర్హులైన యువతీ, యువకులకు ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ద్వారా ఉచితంగా అందిస్తున్న జర్మనీ భాష శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి హితవు పలికారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఐ.టీ.ఐలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను కలెక్టర్ గురువారం లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జర్మనీలో నర్సింగ్, కార్పెంటర్, ఫిజియోథెరపి వంటి అనేక రంగాలలో విస్తృత ఉద్యోగ అవకాశాలు ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆ దేశంతో ఉద్యోగాల కల్పన కోసం ఒప్పదం చేసుకుందని తెలిపారు. ఇందులో భాగంగానే అర్హులైన వారికి ఉచితంగా జర్మనీ భాషలో శిక్షణ అందించేందుకు ఈ తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మూడు నెలల పాటు శిక్షణ అందించిన మీదట, ఉత్తీర్ణులు అయిన వారికి వీసాను సమకూర్చి జర్మనీ దేశంలో ఆకర్షణీయమైన వేతనంపై ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. మూడు నెలల పాటు కొనసాగే శిక్షణ తరగతులకు క్రమం తప్పకుండా హాజరవుతూ చక్కటి ప్రావీణ్యం సాధించాలని సూచించారు. తాము పని చేసే ఉద్యోగాలలో రాణించాలంటే భాషపై పట్టు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అప్పుడే విధుల్లో రాణించగలుగుతారని అన్నారు. కెరీర్ లో చక్కటి ఎదుగుదలకు భాషా ప్రావీణ్యం ఎంతో దోహదపడుతుందని, మానసిక వృద్ధికి కూడా ఉపకరిస్తుందని పేర్కొన్నారు. కలెక్టర్ గా ఈ ప్రాంత ప్రజలకు సమర్ధవంతంగా సేవలు అందించాలనే తపనతో తాను కూడా తెలుగు నేర్చుకున్నానని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన విషయంలో జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన, శిక్షణ అధికారిణి విజేత, బాలుర, బాలికల ఐ.టి.ఐ ప్రిన్సిపాల్స్ యాదగిరి, విద్యాసాగర్, జర్మనీ భాషా బోధకుడు ధీరజ్, స్థానిక కార్పొరేటర్ జగదీశ్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

## రబీ సీజన్‌కు రైతాంగాన్ని ఆదుకోవడానికి

# ప్రభుత్వం వద్ద ప్రణాళికలున్నాయా ?

### ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య



ఇందూర్, బతుకమ్మ : రాబోయే రబీ సీజన్ కు రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం వద్ద ఉన్న ప్రణాళికలు ఉన్నాయా అని వేల్పూర్ భూమయ్య అన్నారు. మొన్నటి వరకు వ్యవసాయ శాఖ అధికారులు రబీలో ఆరుతడి పంటలు వేసుకొమ్మని, వరి మాత్రం వేయవద్దని చెప్పారని ఇప్పుడేమో ముఖ్యమంత్రి నుంచి మంత్రులందరూ వరుసబెట్టి రబీలో అసలే పంట వేయవద్దని చెబుతున్నారని ఈవిధంగా రైతులని అధికారులు ఒకవైపు మంత్రులు ఒకవైపు గందరగోళపరుస్తూ ఆందోళనకు గురి చేస్తున్నారని అన్నారు. గురువారం అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకెఎంఎస్ ఆర్మూర్ డివిజన్ కార్యవర్గ సమావేశం ఆర్మూర్ పట్టణంలో దేవయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ ఎల్.ని.నో నేపథ్యంలో ఈ ఖరీఫ్ సీజన్ లోనే రైతులు ఇబ్బందులు పడ్డారని పూర్తి స్థాయిలో వరి ధాన్యం రాలేదని మరో ఒకటో రెండో తడులో నీళ్లు పారితే వచ్చే అవకాశం ఉన్నాయని పూర్తిస్థాయిలో కరెంటు అందగా రైతులు బోరు వద్ద పడిగాపులు కాస్తున్నారని వారన్నారు. 12 గంటల కరెంటును పగటిపూటనే కటింగులు లేక అందించాలని వారు డిమాండ్ చేశారు. రబీ సీజన్ కు గాను ఏ పంటలు వేయాలని పూర్తిస్థాయిలో ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాలేవని అలాంటప్పుడు రైతులకు మేం ఏం చెబుతామని జిల్లా అధికారులు నిస్సహాయ స్థితిని తెలుపుతున్నారని వారన్నారు. ఇప్పటికైనా రబీ సీజనుకు గాను ఆరుతడి పంటలకు అవకాశం కల్పించాలని భూమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరుతడి పంటలైన మక్క జొన్న, జొన్న, పొద్దు తిరుగుడు అవలు, కుసుమ నువ్వులు, వేరుశనగ, పెసరు, మినుములు తదితర పంటలకు రైతులను ప్రోత్సహించాలని, వీటి విత్తనాలు ఎస్సీ, ఎస్టీ రైతులకు ఉచితంగాను మిగతా రైతులకు 80% సబ్సిడీతో అందించాలని వారన్నారు. వీటితో పాటు పశుగ్రాస కొరతను నివారించేందుకుగాను రైతులకు గడ్డి విత్తనాలు అందించి పాడి,పశువులను గొర్రె,మేకల అభివృద్ధికి తోడ్పడాలని వారన్నారు. చెరుకు పంట కూడా ఆరు తడి పంట అయినందున మూతపడిన ఎన్సిఎస్ఎఫ్ సారంగపూర్ చక్కెర ఫ్యాక్టరీ తెరిపించి దాన్ని బెల్లం కేంద్రంగా మార్చి ప్రభుత్వమే నడపాలని రైతులకు చెరుకు పంట వైపు మళ్లించాలని వారన్నారు. యంత్ర లక్ష్మీలో 80% సబ్సిడీతో అన్ని రకాల పరికరాలను రైతులకు సబ్సిడీతో అందించి రైతును ప్రోత్సహించాలని వారు కోరారు. ఈ సమావేశంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి అనంతయ్య, నాయకులు నిమ్మల భూమేష్, నర్సా గౌడ్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అచ్చంపేట మల్లూరు పీఏసీఎస్ చైర్మన్ల ప్రమాణ స్వీకారం

### ముఖ్య అతిథులుగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు



నిజాంసాగర్, బతుకమ్మ : నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట, మల్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) నూతన చైర్మన్ల ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం గోర్గల్ సొసైటీ ఫంక్షన్ హాల్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట పీఏసీఎస్ చైర్మన్‌గా పట్లోళ్ల జనార్దన్ రెడ్డి, మల్లూరు పీఏసీఎస్ చైర్మన్‌గా భుజంగారి వినోద వెంకట్రామిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన చైర్మన్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావు మాట్లాడుతూ సహకార రంగాన్ని మరింత బలోపేతం చేస్తూ, రైతులకు అవసరమైన సేవలను సమర్థవంతంగా అందించడంలో పీఏసీఎస్ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. రైతుల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ, వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేయాలని నూతన చైర్మన్లకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన నాయకత్వంలో అచ్చంపేట, మల్లూరు సహకార సంఘాలు మరింత అభివృద్ధి సాధించి, రైతులకు మెరుగైన సేవలు అందిస్తాయని ఆశాభావం వ్యక్తమైంది. ఈ కార్యక్రమానికి జుక్కల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్లు, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన చైర్మన్లకు అభినందనలు తెలియజేశారు.

# ఉద్యోగుల డిమాండ్లను అసెంబ్లీలో ప్రస్తావిస్తా ...

### ఎన్ హెచ్‌ఎం సిబ్బంది ధర్నాకు ఎమ్మెల్యే ధన్ పాల్ మద్దతు



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ఆరోగ్య శాఖలోని నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల సమస్యలను వచ్చే అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావిస్తానని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో కొనసాగుతున్న ధర్నాకు గురువారం మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని ఇతర రాష్ట్రాల్లో రెగ్యులరైజ్ చేసినప్పుడు తెలంగాణలో ఎందుకు సాధ్యం కాదని ప్రశ్నించారు. ఉద్యోగులంతా న్యాయమైన డిమాండ్లను కోరుతున్నారని వారికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నానన్నారు. ముఖ్యంగా ఇంక్రిమెంట్లతోపాటు బోనస్ కూడా ప్రకటించాలన్నారు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగి మరణించినట్లయితే ఇన్సూరెన్స్ తో కుటుంబంలో ఒకరికి విద్యార్హతను బట్టి ఉద్యోగం కల్పించాలన్నారు. ధర్నాలు ఎన్ హెచ్ ఎం జిల్లా అధ్యక్షులు సందీప్, నారాయణ, అక్షయ్, విశాల తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో రవీందర్ రెడ్డి...



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని గురువారం బాన్సువాడ ఆర్డీఓ రవీందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. సర్ ప్రక్రియకు సంబంధించిన వివరాలు తహసిల్దార్ సురేందర్ నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. బిఎల్ వో లు సర్ ప్రక్రియపై విధులు నిర్వహిస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కార్యాలయం ఎదుట వాహనాలు పార్కింగ్ చేయకుండా చూసుకోవాలని, అవసరమైతే పోలీసులకు సమాచారం ఇచ్చి తీయించాలని సూచించారు.

### దోశీచంద,తాళ్ల రాంపూర్ గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో

## డి-19 కెనాల్‌లో చెత్త తొలగింపు





ఏర్గట్ల,బతుకమ్మ: డి-19 కెనాల్ ద్వార తాళ్ల రాంపూర్,దోశీచంద, గ్రామాల పరిధిలోని చెరువులు, కుంటలకు నీరందించేందుకు గాను గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో గురువారం రోజున కెనాల్‌లో పేరుకుపోయిన చెత్తను జెసిబి సహాయంతో తొలగించారు. ఇట్టి కార్యక్రమాన్ని రెండు గ్రామాల ప్రజలుతో కలిసి చేపట్టారు. ఇట్టి సందర్భంలో ఇరు గ్రామాల సర్పంచ్ లు గ్రామ ప్రజలు మాట్లాడుతూ కెనాల్‌లో చెత్త, చెదారం,పిచ్చి మొక్కలతో పేరుకుపోవడంతో నీటి ప్రవాహానికి ఇబ్బందిగా ఉన్న విషయాన్ని గ్రహించి,జెసిబి సహాయంతో కెనాల్ ను శుభ్రపరిచి చెరువులు కుంటలకు నీరు చేరేలా మార్గాన్ని చేపట్టామని అన్నారు. ఇట్టి కార్యక్రమం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు సమిష్టిగా కెనాల్ శుభ్రత పనులలో పాల్గొన్నారు,అని తాళ్ల రాంపూర్ ఇంచార్జ్ సర్పంచ్ చాట్ల జనార్ధన్,ధోశీచంద సర్పంచ్ పెదకాపుల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.



## వెల్లుట్ల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పాలకవర్గం ప్రమాణస్వీకారం



ఎల్లారెడ్డి, బతుకమ్మ : కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గల వెల్లుట్ల ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం పాలకవర్గం ప్రమాణస్వీకారం చేసింది. గురువారం వెల్లుట్ల సొసైటీలో చైర్ పర్సన్ గా కమ్మరి భాస్కర్, డైరెక్టర్లుగా జంగిటి గురుప్రతాప్, బ్యాగరి సాయవ్వ, గంగన్నగారి లక్ష్మి, హమీనా బీ, బాల్ కిషన్, శివశంకర్, కె.అంజయ్య, మంద చిరంజీవి, శివాజిరావు, పోతరాజు వెంకటరమణా, బట్టి సాయాగౌడ్, కోల సక్రియా లు ప్రమాణస్వీకారం చేశారు. సొసైటీ సీఈవో పాలకవర్గంచే ప్రమాణం చేయించారు. సొసైటీ పరిధిలో రైతుల సంక్షేమం కోసమే పాటుపడుతానని పాలకవర్గం చైర్ పర్సన్ కమ్మరి భాస్కర్ తెలిపారు. ఈ సీజన్ లో ధాన్యం కొనుగోలు విషయంలో సొసైటీ లక్ష్యాలను చేరుకునే విధంగా అందరూ సహకరించాలని కోరారు.

బతుకమ్మ



# జిజిహెచ్‌కు రూ.65 లక్షల పరికరాలు డొనేట్ చేసిన ఐఓసి





### వైద్యపరికరాలను ప్రారంభించిన ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ: నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అవసరమైనరూ.65 లక్షల విలువైన వైద్య పరికరాలను నిర్మాణ్ ఆర్గనైజేషన్ సహకారంతో సిఎస్ఆర్ క్రింద ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్సంస్థ సమకూర్చింది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా ఐఓసీ విరాళాలతోకొనుగోలు చేసిన వైద్య పరికరాలను గురువారం జిజిహెచ్ ఆరోపెడిక్ ఆపరేషన్ థియేటర్, లేబర్ రూం లలో బిగించిన పరికరాల ను ప్రభుత్వవైద్య కళాశాల ప్రిన్సిపాల్ ప్రో. డాక్టర్ క్రిష్ణ మోహన్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిసూపరింటెండెంట్ డాక్టర్ రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సిఎస్ఆర్ ఫండ్స్ కోసం ఐఓసీ అధికారులు జిజిహెచ్ పిడియాట్రిక్స్ విభాగం అధిపతి,మాజీ జిజిహెచ్ సూపరింటేండేంట్ డాక్టర్ శ్రీనివాస్, జనరల్ మెడిసిన్ విభాగం అధిపతి ప్రొఫెసర్ జల గం తిరుపతిరావు పర్యవేక్షణలో మంజూరు అయ్యాయని తెలిపారు. ఐఓసి ద్వారసిఎస్ఆర్ క్రింద జీజీహెచ్ కు కొత్తగా 3 వెంటి లేటర్లు, 3 బబూల్ సీపాప్ పరికరాలు, 1సిఆర్మ్ యంత్రం, 5 సిఆర్ క్యాసెట్లు, 6 ప్రసవ పట్టికలు,2 కార్డియో టోగ్రఫీ మిషన్లు వైద్య పరికరాలు అందాయన్నారు. ఈ వైద్యపరికరాల వల్ల శస్త్ర చికిత్సలు, ప్రసూతి సేవలు, నవజాత శిశువుల సంరక్షణ, ఇతర వైద్యసేవలు సమర్ధవంతంగా అందుతాయని అన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి సిఎస్ఆర్ కిందరూ 65 లక్షల పరికరాలు అందచేసిన ఐఓసీ, నిర్మాణ్ ఆర్గనైజేషన్ లను ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్తో హెచ్ ఓ డి డాక్టర్ రవి కిరణ్, పిడియాట్రిక్స్ విభాగంఅధిపతి డాక్టర్ శ్రీకాంత్, ప్రసుతి,స్త్రీ రోగ విభాగం అధిపతి డా టి లక్ష్మీ ప్రసన్న తదితర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలకు బల్దియా నోటీసులు



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనిశ్రీనీ డెవలపర్స్ లో పబ్లిక్ పార్క్ కోసంకేటాయించిన స్థలం లో చెపట్టిన నిర్మాణాలకు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు నోటీసులు ఇచ్చారు. గంగాస్థాన్ ఫేస్ 2లోని శ్రీనీ డెవలపర్స్ లోఫీ వెంచర్ లో కొందరుపార్క్ స్థలములో ఇండ్లు కట్టుకున్నారని స్థానిక నివాసులు బల్దియా అధికారులకుఫిర్యాదు చేశారు. దానితో గురువారం రూరల్ తహసీల్దార్, మున్సిపల్ ఎన్ ఫోర్స్ మెంట్,టౌన్ ప్లానింగ్ అధికారుల నోటీసులు జారీచేసి ఇంటికి అతికించారు. శ్రీని వెంచర్ లో 2,000 గజాలు బల్దియాకు సంబంధించినపది శాతం భూమి అని తెలిపారు. సంబంధిత స్థలంలో ఇండ్లు కట్టుకున్న వారికి మూడవసారినోటీసులు జారీ చేశారు. మూడు రోజుల్లో సంబంధిత స్థలం డాక్యుమెంట్లు సమర్పించాలి లేకపోతేకూల్చేస్తామని అధికారులు తెలిపారు. బల్దియా పార్క్ కు కేటాయించిన స్థలంలో అక్రమ కట్టడాలు వెంటనే కూల్చివేయాలని స్థానిక కాలనీ వాసులు అధికారులను డిమాండ్ చేశారు.

# పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

మోర్తాడ్,బతుకమ్మలి మోర్తాడ్ పట్టణంలో గురువారం ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పలువురి పరామర్శించారు. పేద దళిత కుటుంబానికి చెందిన మోత్కు జీవన్ అనే యువకుడు ఇటీవల గల్ఫ్ నుండి అనారోగ్యంతో బాధపడుతు మరణించిన సంగతి తెలిసుకొని వారి భార్య పిల్లలను కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పి వారికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు.ఇటీవల మరణించిన కుదురపాక రాజు వాళ్ళ అమ్మ కాలం చేయడం తో వారి కుటుంబాన్ని పరామర్శించారు.మరియు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆర్ యం పీ డాక్టర్ అశోక్ ను , బీ ఆర్ ఎస్ నాయకులు



నాకిడి శ్రీకాంత్ అనారోగ్యంతో బాధపడుతు చికిత్స పొందుతున్న వారిని యోగ క్షేమాలు తెలుసుకొని వారితో కొద్దిసేపు మాట్లాడారు.



కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కల్లెడ ఏలీయా, సర్పంచ్ బోగ ఆనంద్, మాజీ వైస్ ఎంపీపీ పవన్, ఉప సర్పంచ్ సామ శ్రీనివాస్, గోపిడీ సత్యనారాయణ, ఇంతియాజ్, యూసుఫ్ జేసీ గంగారెడ్డి, అశోక్, చిన్న రాజేశ్వర్, మహిపాల్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

### పలువురిని పరామర్శించిన
## ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి



మోర్తాడ్,బతుకమ్మలి మోర్తాడ్ పట్టణంలో గురువారం ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పలువురి పరామర్శించారు. పేద దళిత కుటుంబానికి చెందిన మోత్కు జీవన్ అనే యువకుడు ఇటీవల గల్ఫ్ నుండి అనారోగ్యంతో బాధపడుతు మరణించిన సంగతి తెలిసుకొని వారి భార్య పిల్లలను కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పి వారికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు.ఇటీవల మరణించిన కుదురపాక రాజు వాళ్ళ అమ్మ కాలం చేయడం తో వారి కుటుంబాన్ని పరామర్శించారు.మరియు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆర్ యం పీ డాక్టర్ అశోక్ ను , బీ ఆర్ ఎస్ నాయకులు నాకిడి శ్రీకాంత్ అనారోగ్యంతో బాధపడుతు చికిత్స పొందుతున్న వారిని యోగ క్షేమాలు తెలుసుకొని వారితో కొద్దిసేపు మాట్లాడారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కల్లెడ ఏలీయా, సర్పంచ్ బోగ ఆనంద్, మాజీ వైస్ ఎంపీపీ పవన్, ఉప సర్పంచ్ సామ శ్రీనివాస్, గోపిడీ సత్యనారాయణ, ఇంతియాజ్, యూసుఫ్ జేసీ గంగారెడ్డి, అశోక్, చిన్న రాజేశ్వర్, మహిపాల్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కరెంట్ కష్టాలపై దృష్టి సారించాలి

### పంట పొలాలకు కరెంటు నీటి కష్టాలు లేకుండా చూడాలి

### కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

కామారెడ్డి, బతుకమ్మ:తెలంగాణలో కరెంటు కష్టాల కారణాలపై ప్రభుత్వం దృష్టి సారించాలి. రైతులకు పంట పోలాలకు విధ్యుత్, నీటి కష్టాలు లేకుండా చూడాలని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు 24 గంటలు కరెంటు ఇచ్చారు కదా, ఇప్పుడు రేవంత్ రెడ్డి సర్కార్ లో రోజుకు 4-5 గంటలు కరెంటు కోతలు ఎందుకు వస్తున్నాయి? అని ప్రశ్నించారు. రైతులకు ఉచిత కరెంటు అంటున్నారు కానీ, ట్రాన్స్ ఫార్మర్లు పేలిపోతున్నాయి, మోటార్లు కాలిపోతున్నాయి, దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు అన్నారు. పేదవాడికి 500 రూపాయలు వచ్చే కరెంటు బిల్లు ఇప్పుడు 1500 అవుతోంది, ఇది పేదల



మీద భారం కాదా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కరెంటు సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు అమ్మేయాలని చూస్తోందా? కమీషన్ల కోసమే కరెంటు కష్టాలు సృష్టిస్తున్నారా? అని సందేహం వ్యక్తం చేశారు. కామారెడ్డి, నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో రాత్రంతా కరెంటు ఉండటం లేదు, పిల్లల చదువులు ఎలా? మహిళలు ఎలా బతకాలి అన్నారు. కేసీఆర్ కట్టించిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నుంచి పూర్తి కరెంటు ఎందుకు తీసుకోవడం లేదు? కరెంటు లేక



చేనేత కార్మికులు, చిన్న పరిశ్రమలు నష్టపోతున్నారు, ఇది ప్రభుత్వానికి కనిపించడం లేదా అన్నారు 200 యూనిట్ల ఉచిత కరెంటు హామీ ఏమైంది? ఇప్పటి వరకు ఒక్క ఇంటికైనా వచ్చిందా అన్నారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఒక్క కరెంటు సమస్య లేకుండా చూశాను, మరి ఇప్పుడున్న ఎమ్మెల్యే ఏం చేస్తున్నారు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే కామారెడ్డిలో మళ్లీ 24 గంటల కరెంటు వస్తుందని ప్రజలకు భరోసా ఇస్తారా అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# హత్య కేసులోఒకరికి జీవిత కారాగార శిక్ష

### -ఎస్సి,ఎస్టి చట్ట ప్రకారం మరో పదేళ్ల కఠిన జైలు శిక్ష

నిజామాబాద్లీగల్, బతుకమ్మషెడ్యూల్కులానికి చెందిన ఒక యువకుడిని హత్య చేసిన కేసులో కారడి సాయి కుమార్ కు జీవిత ఖైదు,షెడ్యూల్ కులానికి చెందిన యువకుడని తెలిసి నేరం చేసినందుకుగాను మరో పదిసంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ నిజామాబాద్ షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల పై జరిగిన అత్యాచారాలను విచారణచేసే న్యాయస్థానం స్పెషల్ జడ్జి సుగాలి నారాయణ గురువారం తీర్పు చెప్పారు. స్పెషల్పబ్లిక్ ప్రాసిక్యూటర్ దయాకర్ గౌడ్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.కామారెడ్డిజిల్లా పెద్ద కొడప్గల్ గ్రామ నివాసులైన కారడి సాయి కుమార్,మెట్టుమీది బస్వరాజ్ స్నేహితులు వీరిద్దరికీ మద్యం తాగే అలవాటు ఉంది. పని పాటలేకుండా మద్యం సేవిస్తూ తిరిగేవారు.మద్యం తాగినప్పుడల్ల బస్వరాజ్ డబ్బులు ఇవ్వమనిసాయి కుమార్ ను ఇబ్బందులకు గురి చేసేవాడు. సాయి కుమార్ కు పెద్ద కొడప్గల్ లో ఒక ప్లాట్ఉండడంతో దానిని అమ్ముకొనగ 25 లక్షలు సమకూరడంతో అందులో కొన్ని లక్షలతోని గ్రామశివారులోని ప్రణయ్ రెడ్డి ప్లాట్స్ లలో ఒక ఫ్లాట్ కొనుగోలు చేసుకుని ఇంటినినిర్మించుకుని పనిలో ఉండగా కూడా ఇద్దరు మద్యం తాగేవారు.డబ్బుల కోసం బస్వరాజ్ అడగడంమనసున పెట్టకుండా చేయడంతో ఇతగాని చంపేస్తే పీడ విరగడ అవుతుందని బావించిన సాయికుమార్ తాను కొత్తగా నిర్మిస్తున్న ఇంట్లో దావత్ చేసుకుందామని 2023 నవంబర్ 25 నపిలవడంతో అక్కడికి వెళ్లాడు బస్వరాజ్. ఇద్దరు కలిసి మద్యం సేవించారు. బస్వరాజ్తిరిగి డబ్బులు కావాలని బలవంతం చేస్తూ కట్టెతో సాయి తలపై కొట్టాడు అదే కట్టెతీసుకున్న సాయి బస్వరాజ్ తలపైన కొట్టడంతో కింద పడ్డ అతనిని అక్కడ ఉన్న కొబ్బరితాడుతో మెడ చుట్టూ ఉచ్చు బిగించి చంపి వేశారు అని నేర అభియోగాలు కోర్టు విచారణ లోరుజువు అయినట్లు స్పెషల్ జడ్జి సుగాలి నారాయణ తమ తీర్పు లో నిర్ధారించారు. హత్య చేసిననేరంకు గాను సాయి కుమార్ కు జీవిత ఖైదు, షెడ్యూల్కులానికి చెందిన వ్యక్తి అని తెలిసి నేరం చేసినందుకుగాను షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల అత్యాచారాల నిరోధక చట్టంప్రకారం పది సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధించినట్లు పి పి దయాకర్ గౌడ్పేర్కొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్

ఎల్లారెడ్డి, బతుకమ్మ:ఎల్లారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఎనిమిది మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే మధన్ మోహన్ సీఎం. ఆర్.ఎఫ్, కళ్యాణలక్ష్మి పథకాల చెక్కులను పంపిణీ చేశారు. బుధవారం రూ.2.40 కోట్ల విలువైన 225 సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ కళ్యాణలక్ష్మి ద్వారా 33 మంది లబ్ధిదారులకు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో 225 మంది లబ్దిదారులకు రూ.2 కోట్ల 40 లక్షల విలువైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా, కళ్యాణలక్ష్మి పథకం కింద ఎల్లారెడ్డి మండలానికి చెందిన 17 మంది లబ్ధిదారులకు, నాగిరెడ్డిపేట మండలానికి చెందిన 16 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈసంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కుటుంబాలకు సీఎం.ఆర్.ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడంతో పాటు, అర్హులైన ఆడబిడ్డల వివాహాలకు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోంది అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే మదన్ మోహన్ తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు



# విద్యార్థుల కుటుంబాలకు ఇంటి పన్ను మాఫీ

### పంచాయతీ పాలకవర్గం వినూత్న నిర్ణయం

### సర్పంచ్, ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులపై గ్రామస్థుల ప్రశంసలు..

కమ్మర్‌పల్లి, బతుకమ్మ:ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడంతో పాటు, ప్రభుత్వ విద్యను ప్రోత్సహించేందుకు కమ్మర్‌పల్లి మండలం కోనాపూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం వినూత్న నిర్ణయం తీసుకుంది. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో కొత్తగా చేరిన 15 మంది విద్యార్థుల కుటుంబాలకు ఇంటి పన్నును మాఫీ చేసింది. విద్యకు ప్రాధాన్యతనిస్తూ, విద్యార్థుల తల్లిదండ్రుల ను ప్రోత్సహించే దిశగా గ్రామ పంచాయతీ పాలకవర్గం తీసుకున్న ఈ నిర్ణయంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వ విద్యకు ప్రోత్సాహం**

ప్రస్తుత పరిస్థితుల్లో చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చదివించేందుకు ఆసక్తి చూపుతున్న తరుణంలో, ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పెంచేందుకు కోనాపూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం ముందడుగు వేసింది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించిన కుటుంబాలకు ఇంటి పన్ను మాఫీ చేయడం ద్వారా ప్రభుత్వ విద్య ప్రాధాన్యతను చాటిచెప్పింది. ఈ నిర్ణయం విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రోత్సాహాన్ని అందించడంతో పాటు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెరిగేందుకు దోహదపడుతుందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గ్రామ పంచాయతీ పాలకవర్గం తీసుకున్న ఈ నిర్ణయం ఇతర గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి గ్రామస్థులు, ప్రజాప్రతినిధు లు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.



. . . సర్పంచ్, ఉప సర్పంచ్‌కు అభినందనలు కోనాపూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం తీసుకున్న ఈ నిర్ణయంపై గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యను ప్రోత్సహిస్తూ 15 మంది విద్యార్థుల కుటుంబాలకు ఇంటి పన్ను మాఫీ చేసినందుకు గ్రామ సర్పంచ్ అరుణ్, ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులను అభినందించా రు.భవిష్యత్తులోనూ గ్రామంలో విద్యాభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఇలాంటి ప్రోత్సాహక చర్యలు చేపట్టాలని కోరారు.

## వెన్నెముక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సరైన భంగిమలో కూర్చోవాలి

### క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి

### మెడికవర్ హాస్పిటల్ న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీ కృష్ణాదిత్య



నిజామాబాద్ , బతుకమ్మ:వెన్నెముక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సరైన భంగిమలో కూర్చోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం తప్పనిసరి అని మెడికవర్హాస్పిటల్ న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీ కృష్ణాదిత్య అన్నారు. ప్రపంచ వెన్నెముకదినోత్సవం ( వరల్డ్ స్పైన్ డే ) సందర్భంగానిజామాబాద్ మెడికవర్ హాస్పిటల్ న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీ కృష్ణాదిత్య వెన్నెముకఆరోగ్యం, వెన్నునొప్పి నివారణ వెన్నెముక సంబంధిత సమస్యల పైఅవగాహన కల్పిస్తూ... ఎక్కువసేపు ఒకే స్థితిలో కూర్చోకుండా మధ్యమధ్యలో నడవడం, బరువులు ఎత్తేటప్పుడు జాగ్రత్తలు పాటించడంఅవసరమని సూచించారు. వెన్ను నొప్పితో పాటు కాళ్లు లేదా చేతుల్లో తిమ్మిర్లు, బలహీనత వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యంచేయకుండా వైద్యులను సంప్రదించాలని తెలిపారు. వెన్నెముక మన శరీరానికి ప్రధానఆధారమని, శరీరాన్ని నిటారుగా ఉంచడంలో, కదలికల్లో వెన్నుపాము రక్షణలో కీలక పాత్రపోషిస్తుందని తెలిపారు. ప్రస్తుతం ఎక్కువ సేపు కూర్చుని పనిచేయడం, సరైన భంగిమలో కూర్చోకపోవడం, వ్యాయామం లేకపోవడం, అధిక బరువులు ఎత్తడం వంటి కారణాల వల్ల వెన్నునొప్పి, మెడనొప్పి వంటి సమస్యలు పెరుగుతున్నా యని పేర్కొన్నారు.వెన్నెముక సంబంధితసమస్యలు ప్రారంభ దశలో గుర్తించి సరైన చికిత్స తీసుకోవడం ద్వారా అనేక సమస్యలునివారించవచ్చని డాక్టర్ శ్రీ కృష్ణాదిత్య అన్నారు. మెడికవర్ హాస్పిటల్ నిజామాబాద్ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలుఅందించడంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తోంది అని తెలిపారు.

## భాదిత కుటుంబాలకు ఎల్ఓసీల అందజేశారు



వేల్పూర్, బతుకమ్మ :మండలంలోని వేల్పూర్ మండల కేంద్రానికి చెందిన జంగరాజు గంగాధర్, మండలంలోని పచ్చల నడుకుడ గ్రామానికి చెందిన జాన జమున అనే ఇద్దరు అనారోగ్య భాధితుల కుటుంబాలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి గురువారం ఎల్ ఓ సీలను అందజేశారు. గంగాధర్ మాయోసైటీస్ అనే వ్యాధితో భాధపడుతూ, పచ్చల నడుకుడ కు చెందిన జనా జమున అనారోగ్యంతో చికిత్స నిమిత్తం నిమ్స్ హాస్పిటల్ లో చేరారు. వారి ఆర్థిక పరిస్థితి బాగలేదని, సహాయం అందించాలని ఆయా గ్రామాల బీయర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేకు విన్నవించారు. వెంటనే స్పందించిన ప్రశాంత్ రెడ్డి వారి వైద్య చికిత్స నిమిత్తం ఇరువురుకి తల రూ. 2 లక్షల ఎల్ ఓ సీ లను మంజూరు చేయించి, సంబంధిత పత్రాలను భాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్ట కాలంలో ఆర్థిక భరోసాను అందించిన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు



మద్నూర్, బతుకమ్మ :కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల పరిధి లోని తాడి హిప్పర్గ గ్రామంలో గురువారం నాడు బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయా లకు ప్రతీకగా నిలిచే ఈ పండుగను గ్రామ మహిళలు, యువతులు భక్తిశ్రద్ధలతో, ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ అశ్విని కంకర్నె ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహిళలంతా ఒకచోటికి చేరి, రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. అనంతరం బతుకమ్మల చుట్టూ తిరుగుతూ, సాంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలతో సందడి చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తుల ఆనందోత్సాహాల మధ్య తాడి హిప్పర్గ గ్రామంలో సంపూర్ణ పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ బతుకమ్మ సంబరాలను ఘనంగా విజయవంతం చేశారు.

## దుర్గాదేవి ఆలయంలో కొనసాగుతున్న అన్నదానం

### ఆలయ అధ్యక్షుడు ఆమంద్ విజయ్ కృష్ణ



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ నగరంలోని గుమస్తా కాలనీలో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి ఆలయంలో నిర్వహిస్తున్న తొమ్మిది రోజుల అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. అన్నదానం మహాదానం అనే స్ఫూర్తితో ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాదాన్ని అందిస్తూ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. దాతల సహకారంతో భక్తులకు అన్నప్రసాద వితరణ చేపడుతున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు ఆమంద్ విజయ్ కృష్ణ మాట్లాడుతూ అమ్మవారిని తొమ్మిది రూపాలలో కొలుస్తున్నామని తెలిపారు. ప్రజలు తండోతండాలుగా వస్తుండడంతో వారికి అమ్మవారి ఆశీస్సులతో తొమ్మిది రోజుల పాటు నిత్యాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే ఐదు రోజులు విజయవంతంగా పూర్తయ్యాయని, మిగిలిన నాలుగు రోజుల కార్యక్రమాన్ని కూడా విజయవంతంగా నిర్వహించేందుకు భక్తులు, దాతలు సహకరించాలని కోరారు. ఈ పవిత్ర సేవా కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు, భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్‌ల అందజేత



వేల్పూర్, బతుకమ్మ :మండలంలోని రామన్నపేట గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులకు సంబంధించి మంజూరైన ప్రొసీడింగ్ లను గురువారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. గ్రామ కాంగ్రెస్ శాఖ ప్రెసిడెంట్ ఎలుక శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో లబ్దిదారులకు ప్రొసీడింగ్ లను అందజేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ నవీన్, సీనియర్ నాయకులు శోభన్ రెడ్డి, జమోహన్ రెడ్డి, పొన్నాల చిన్నయ్య, భూమేశ్వర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నితిన్, తూట్కూరి మైపాల్ రెడ్డి, భూమేశ్వర్, గుమ్ముల మహేందర్, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలవుటద్దమైన బతుకమ్మ పండుగ వేడుకలను పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్ లో గల పట్టణ గౌడ సంఘం ఫంక్షన్ హాల్ లో బతుకమ్మ సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో గౌడ సంఘ మహిళలు, యువతులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సతీమణి సంధ్య రాణి, నగర మేయర్ కూరగాయల ఉమారాణి మాట్లాడుతూ మహిళలంతా సాంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల ప్రకృతి సిద్ధమైన తంగేడు, గునుగు, చామంతి, బంతి పూలతో ఆకర్షణీయమైన బతుకమ్మలను పేర్చారు. అనంతరం బతుకమ్మ లను మధ్యలో ఉంచి, వాటి చుట్టూ తిరుగుతూ "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో" అంటూ సాంప్రదాయ జానపద పాటలతో, చప్పట్లతో కోలాటాలాడుతూ ఆడిపాడారు.తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు బతుకమ్మ పండుగ ప్రతీక అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గౌడ్, ఖిల్లా గంగాధర్ గౌడ్, నర్సా గౌడ్, కార్యవర్గ సభ్యులు, పెద్ద సంఖ్యలో కుల బాంధవులు, మహిళలు పాల్గొన్నారు.



## ఏర్గట్ల మండలంలో బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి వేముల

ఏర్గట్ల,బతుకమ్మ: ఏర్గట్ల మండలం తాళ్ల రాంపూర్ గ్రామంలో ఏర్గట్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పూర్ణానందం అన్న శంకర్ మరణించిన విషయం తెలిసి బాల్కొండ ఎమ్మెల్యే మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి వారి కుటుంబాన్ని, అలాగే ఏర్గట్ల మాజీ జెడ్ పి టి సి సభ్యుడు గుల్లె రాజేశ్వర్ బావ ఏర్గట్ల లో ఇటీవలే మరణించిన విషయం తెలిసి వారి కుటుంబాలను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేయడం జరిగింది.బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి వెంట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్గట్ల గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## భూభారతి భూముల రీసర్వేపై అవగాహన సదస్సు

మోస్రా, బతుకమ్మ : కారేగాం తాండా గ్రామంలో భూభారతి భూముల రీసర్వేకు సంబంధించి గ్రామసభ నిర్వహించి గురువారం రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్‌తో శశి కుమార్ పాటు బోధన్,ఆర్మూర్ ప్రాంతాలకు చెందిన సంబంధిత అధికారులు హాజరయ్యారు. గ్రామ సర్పంచ్ డాక్టర్ రమావత్ లాల్ సింగ్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల ఎంఆర్ఓ వీర్ సింగ్ భూభారతి భూముల రీసర్వే ప్రక్రియ,భూములకు సంబంధించిన సర్వే వివరాలు,రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రైతులు తమ భూములకు సంబంధించిన పత్రాలు, సర్వే వివరాలను సిద్ధంగా ఉంచుకొని రీసర్వే ప్రక్రియలో అధికారులకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామసభ సభ్యులు, రైతులు, గ్రామస్థులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

